





Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక






గురువారం 27-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :177 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్



## సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

- ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు.
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.
- రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు.

భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం)లోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. పేజి 2లో

## చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంది: సుప్రీం

చట్టాన్ని తప్పించుకొని విదేశాలకు పారిపోయే నేరగాళ్లను వెనక్కి తెచ్చే హక్కు కేంద్రానికి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. తన అప్పగింతను సవాల్ చేస్తూ విజయ్ మురళీధర్ అనే పిటిషనర్ దాఖలు చేసిన వ్యాజ్యంపై బుధవారం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పేజి 2లో



## హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన మోదీ

అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అదస్తుందని చెప్పారు. కొన్నేళ్లుగా ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.




2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పవర్‌స్కామ్‌కు తెరలేపింది:




- హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.

2 లో

## పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తగ్గింపుపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?: కేటీఆర్



2 లో

## జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్

### వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
### అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూగ్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=రూ)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు.

తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. పేజి 2లో

## గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం



2 లో

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడే అవకాశం



2 లో

## జగన్ నిరూపిస్తే..

### ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా: భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

అమరావతి: అరటి పంటకు గత ఐదేళ్లలో బీమా చెల్లించినట్టు జగన్ నిరూపిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని.. నిరూపించకపోతే ఆయన రాజీనామా చేస్తారా? అని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. జగన్.. పులివెందుల రైతుల వెన్ను విరిచాడని మండిపడ్డారు. 2019-24 మధ్య రాయలసీమకు అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇచ్చినట్లు జగన్ చూపగలరా అని ప్రశ్నించారు. త్వరలోనే అరటి రైతుల సమస్య పరిష్కారమవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. 2019-24 మధ్య రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఎందుకు జరిగాయో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంట విస్తీర్ణం పెరిగి, ఉత్తరాది నుంచి ఎక్కువ దిగుబడి రావటం కారణంగా అరటి రైతులు తాత్కాలిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ అరాచకాల వల్లే పులివెందుల బనానా ప్రాసెసింగ్ యూనిట్ మనుగడలోకి రాలేదని చెప్పారు. జగన్ అసెంబ్లీకి వస్తే అన్ని వాస్తవాలు బయటపెడతామన్నారు.



## 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..



- 2029లో మళ్లీ మేమే వస్తాం
- వైసీపీ నేతలు రాసిపెట్టుకోండి
- రాజోలు గడ్డపై పవన్ సవాల్

ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. పేజి 2లో

# సంపాదకీయం

## భారతి ఆరాధకులు కానరారే

'నేను ఎవరి కోసం తీయని రాగాల్ని పాడాలి?.. మన కనుల ముందే దేశం ఆకలితో కుమిలిపోతున్నప్పుడు. దేశమంతా విషాన్ని మథిస్తుంటే, ఢిల్లీ మద్యం సేవిస్తోంది. దేశమంతా చీకటి నిండితే ఢిల్లీ మెరిసిపోతోంది..' అని హిందీ కవి రాంధారీ సింగ్ దినకర్ (1908%–%74) ఆక్రోశించారు. ఆయన బిహారీ. కాంగ్రెస్‌వాది. జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా దినకర్‌ను మూడుసార్లు రాజ్యసభకు ఎంపిక చేశారు. రాజ్యసభ సభ్యుడుగా ఉన్నప్పుడే ఆయన ఈ కవిత రాశారు. దినకర్ కవితలు ప్రజల వెతలను ప్రభావవంతంగా వ్యక్తం చేశాయి. కనుకనే వాటిని జయప్రకాశ్ నారాయణ్ మాత్రమే కాదు, అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీ సైతం అమితంగా అభిమానించారు. ఈ బిహారీ కవి కవితల్ని వాజపేయి అనేక సందర్భాల్లో ఉటంకించేవారు. మోదీ సైతం తరచూ ఉటంకిస్తూ దినకర్ పట్ల తన అభిమానాన్ని చాటుతుంటారు. కాంగ్రెస్‌వాది అయిన ఈ కవి తల్లజుని శతజయంత్యుత్సవాలను భారతీయ జనతా పార్టీ ఘనంగా నిర్వహించింది. అధికార పీఠాలు గుర్తించినా, గుర్తించకపోయినా కవులు, రచయితలు తమ మనసు కలచివేసిన వాస్తవాల గురించి రచిస్తూనే ఉంటారు. చాలామంది జర్నలిస్టులు రాయలేని నిజాలు కవులు, రచయితల రచనల్లో తచ్చాడుతుంటాయని అంగీకరించక తప్పదు.

బిహార్‌లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే నేరచరితులు 68 నుంచి 53 శాతానికి తగ్గిపోవడం ఒక శుభపరిణామం. గతంలో బిహార్‌లో సాహితీవేత్తలు, రచయితలు, కవులు క్రియాశీలంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేవారు. తర్వాతి కాలంలో వారి స్థానంలో నేర చరితులు ప్రవేశించారు. రామకృష్ణ బేణిపురి, లక్ష్మీనారాయణ సుధాంశు, ఫణీశ్వర్‌నాథ్ రేణు వంటి రచయితలు 1950వ దశకంలో ఎన్నికల బరిలో నిలిచి పోరాడారు. బేణిపురి, సుధాంశు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుపాలయ్యారు. ఆ స్ఫూర్తితో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు కూడా. దళితుల హక్కుల పరిరక్షణ, రైతుల ప్రయోజనాల కోసం పోరాడిన ఫణీశ్వర్‌నాథ్ రేణు (1921%–%77) అరారియా జిల్లాలోని ఫోర్బ్స్ గంజ్ నియోజకవర్గం నుంచి 1972లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. కబీర్ గీతాల్ని, రామాయణ శ్లోకాల్ని, అమీర్ ఖుస్రో పర్షియన్ కవితల్ని ఉటంకిస్తూ ఆయన ప్రచారం చేశారు. ఎందరో రచయితలు, కళాకారులు ప్రచారం చేసినా ఆయన కేవలం 5వేల ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు. 'తీస్రీ కసమ్' లాంటి కళాత్మక సినిమాలకు ప్రేరణనిచ్చిన రేణు ఎన్నికల ఓటమి తర్వాత 'కాగజ్ కీ నావ్' (కాగితపు పడవ) అనే నవల రచించారు. అప్పటికి దేశంలో ఎన్నికల వాతావరణం సంపన్నులకు, నేర చరితులకు అనుకూలంగా మారిపోయింది. ఆ తర్వాతి కాలంలో దేశంలో రచయితలు, కళాకారులకూ%–% రాజకీయ వ్యవస్థకూ దూరం రోజురోజుకూ పెరిగిపోయింది. రేణు సృజించిన సాహిత్యంలోని స్ఫూర్తిదాయక మాటలను మోదీ, నితీశ్‌కుమార్ మొదలైన నేతలు తరచూ ఉటంకిస్తూ ఉంటారు.

బిహార్‌లోని మధుబని ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల గాయని మైథిలీ థాకూర్%– మైథిలీ, భోజ్‌పురి, హిందీ భాషల్లో స్వంత గీతాలతో పాటు భక్తి గీతాలూ ఆలపిస్తుంటారు. గాయనిగా సామాజిక మాధ్యమాలలో ఆమె బహుళ ప్రచారం పొందారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో అలీనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఆమె విజయం.. ఉక్కబోస్తున్న వాతావరణంలో ఒక మలయానిలం వీయడం లాంటిదే. మైథిలిని తమ అభ్యర్థిగా బీజేపీ నిలబెట్టడం ఆ పార్టీ ఆలోచనా విధానానికి యుక్తమైన నిర్ణయమే. అయితే దేశంలో తమ పార్టీ భావజాలంతో సంబంధం లేకపోయినా ప్రముఖ రచయితలను, కళాకారులను చట్టసభలకు, ముఖ్యంగా పార్లమెంటు ఎగువసభ అయిన రాజ్యసభకు ఎంపిక చేయడమనే ఒక మంచి సంప్రదాయాన్ని జాతీయ స్థాయిలో కొనసాగించిన నేతలు ఉన్నారు. నెహ్రూ నుంచి వాజపేయి దాకా ఈ సంప్రదాయాన్ని పాటించారు. నెహ్రూ తరచూ రచయితలను తీన్‌మూర్తి భవన్‌కు పిలిచి మాట్లాడడమే కాక గేటు వరకూ వచ్చి వారికి వీడ్కోలు చెప్పేవారు. మైథిలీ శరణ్ గుప్తా, కెఎం.పణిక్కర్, తారాశంకర్ బందోపాధ్యాయ, హరివంశరాయ్ బచ్చన్, జి.శంకర్ కురూప్, ఉమాశంకర్ జోషి, అబూ అబ్రహం, హబీబ్ తన్వర్, భగవతి చరణ్ వర్మ, కుష్వంత్ సింగ్, అమృతా ప్రీతమ్, ఆర్‌కె.నారాయణ్, కర్తార్‌సింగ్ దుగ్గల్, సి.నారాయణరెడ్డి, విద్యానివాస్ మిశ్రా, జావేద్ అఖ్తర్ తదితరులు రాజ్యసభకు నామినేట్ అయిన వారే. సినారెను రాజ్యసభకు నామినేట్ చేసిన సాహిత్య సహృదయుడు వాజపేయి. సినారెను చూడగానే వాజపేయి కవిత్వ పిపాసి అయిపోయేవారు. ఇరువురూ పార్లమెంటు నడవాల్లో ఉర్దూ కవితలను గుర్తు చేసుకుంటూ నడిచేవారు. తర్వాతి కాలంలో పెద్దల సభకు కవులు, రచయితలను ఎంపికచేయడం క్రమంగా తగ్గిపోయింది. ఒకవేళ ఒకరిద్దరిని ఎంపికచేసినా నాటి ప్రమాణాలు వారిలో కనపడడం తక్కువే.

# గ్రీవెన్స్ పై ఎమ్మెల్యేలు అలసత్వం

మొదటి పేజీ తరువాయి

**23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు**

**నారా లోకేష్ సంచలన నిర్ణయం**

తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో–ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో–ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో–ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

## హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్

# సర్వీసెస్‌ను ప్రారంభించిన మోదీ

మొదటి పేజీ తరువాయి


హైదరాబాద్: హైదరాబాద్‌లో శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అదస్తుందని చెప్పారు. కొన్నేళ్లుగా ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటికే భారత్ 1500 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చిందని వివరించారు. ఎయిర్‌క్రాఫ్ట్‌ల సర్వీస్ సెంటర్ భారత్‌లో ఏర్పాటు కావడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించే విధానంలో ముందుకు వెళు న్నట్లు తెలిపారు. కొన్ని రంగాల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించినట్లు చెప్పారు.

శాఫ్రాన్ సంస్థ హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇది నగర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని చెప్పారు. ఏరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందని వివరించారు. ఏవియేషన్ రంగానికి చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయని, ఎంతో మంది నిపుణులు ఇక్కడ ఉన్నారని పేర్కొన్నారు. శాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

భవిష్యత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ ఖర్చు భారీగా తగ్గుతుంది: రామ్మోహన్ నాయుడు

శాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ ఖర్చు భారీగా తగ్గుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. దీని వల్ల ఆ లాభం ప్రయాణికులకు కూడా బదిలీ అవుతుందని పేర్కొన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ కోసం సింగపూర్, మలేసియా వంటి దేశాలపై అధికంగా ఆధారపడుతున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ వల్లే ఇది సాధ్యమవుతోందని వివరించారు. హైదరాబాద్ నగరం ఏవియేషన్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు.

## విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం: చంద్రబాబు



అమరావతి: ప్రజల గుండెల్లో అంబేద్కర్ శాశ్వతంగా ఉండిపోతారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

"విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యం. నిరంతర శ్రమతోనే అనుకున్నది సాధించగలం. సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ఏదైనా సాధ్యమవుతుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకు వెళ్లాలి. చిన్న వయసులోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. నాలుగో సారి సీఎంగా పనిచేస్తున్నాను. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. విద్యార్థులు ఎక్కడా తడబడలేదు. బాధ్యత గుర్తుపెట్టుకునేలా.. స్ఫూర్తినిచ్చేలా మాక్ అసెంబ్లీ నిర్వహించారు" అని సీఎం కొనియాడారు.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడే అవకాశం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ గురువారం వాయుగుండంగా బలపడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆ తరువాత 48 గంటల్లో ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ మరింత బలపడే అవకాశముందని పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో రేపు.. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 35 నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని పేర్కొన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణశాఖ సూచించింది. మలక్కా జలసంధి, ఇండోనేషియాను ఆనుకుని ఉన్న 'సెన్యార్' తుపాను తీరం దాటిందని వెల్లడించింది.

## జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్



మొదటి పేజీ తరువాయి

టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు–హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం

మొదటి పేజీ తరువాయి

తెలుగు, మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లోకి అనువదించిన రాజ్యాంగ ప్రతులను విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు. "ఈ చరిత్రాత్మక దినోత్సవం సందర్భంగా మీ అందరి మధ్య ఉండటం నాకు సంతోషంగా ఉంది. 1949, నవంబర్ 26న రాజ్యాంగసభ సెంట్రల్ హాలులో రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తి చేసి ఆమోదించుకున్నారు. ముసాయిదా కమిటీ ఛైర్మన్ బీఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగ వాస్తుశిల్పుల్లో ముఖ్యులు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా మన సోదరీమణుల సాధికారతకు పార్లమెంట్ చర్యలు తీసుకుంది. జీఎస్టీ ద్వారా ఆర్థిక సమైక్యతను ప్రోత్సహించారు. ఆర్టికల్ 370తో రాజకీయ సమైక్యతకు ఉన్న ఆటంకం తొలగిపోయింది" అని స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వాలు తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించారు. కాగా.. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వశాఖలు, విభాగాలు, వాటి అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి.

ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని దేశ ప్రజలకు లభించిన వాగ్దానమని పేర్కొన్నారు. దీనిద్వారా ప్రాంతం, మతం, కులం, సంపదతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరికీ న్యాయం, సమానత్వం, గౌరవం లభిస్తుందని, అది పేదలు, అణగారిన వర్గాల రక్షణ కవచం అని రాసుకొచ్చారు.

## చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంది: సుప్రీం

మొదటి పేజీ తరువాయి

అక్రమ రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద గుజరాత్‌కు చెందిన విజయ్ మురళీధర్ ఉద్వానీపై 153 కేసులు నమోదయ్యాయని అధికారులు వెల్లడించారు. అతడు 2022లో దుబాయ్‌కు పారిపోయాడు. తనపై జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసును వెనక్కి తీసుకోవాలని, తన అప్పగింత కోసం యూఏఈ ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఉపసంహరించుకోవాలని విజయ్ వేసిన పిటిషన్‌ను గతంలో గుజరాత్ హైకోర్టు తిరస్కరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అతడు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. "మీపై ఎన్నో కేసులు నమోదై ఉన్నాయి. స్వదేశానికి తిరిగిరండి. చట్టాన్ని తప్పించుకొని పారిపోయేవారిని వెనక్కి రప్పించే హక్కు కేంద్రానికి ఉంటుంది" అని విచారణలో భాగంగా సుప్రీం (%ాబజూతీవఎవ జశీబతీ%) వ్యాఖ్యలు చేసింది.

పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. విజయ్‌పై 38 నేరాలు నమోదై ఉన్నాయని, వాటి వివరాలు ఏవీ అతడికి తెలియవని కోర్టుకు వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ఆక్షేపించింది. ఆ వివరాలు కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. అదేమీ రాకెట్ సైన్స్ కాదని, అతడికి వ్యతిరేకంగా అరెస్టు వారెంట్ ఉందని గుర్తుచేసింది. "దుబాయ్ లో ఉన్న మీకు ఈ వివరాలన్నీ ఒక పళ్లెంలో పెట్టి అందించాలని అనుకుంటున్నారా..?ఇక్కడికి రండి.. పూర్తి వివరాలు అందుతాయి" అని మందలించింది.

విజయ్ వద్ద అతడి పాస్‌పోర్టు లేదని, సహనిందితుడు ఒకరు కస్టడీలో చనిపోయాడని న్యాయవాది కోర్టుకు వెల్లడించగా.. "అతడిని అధికారులు తీసుకువస్తారులే" అని సుప్రీం వ్యాఖ్యానించింది. ఆ నిందితుడిది సహజ మరణం అని పోలీసులు న్యాయస్థానానికి వెల్లడించారు. ఈ వాదనల తర్వాత పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో.. విజయ్ తరఫు లాయర్ దానిని ఉపసంహరించుకున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పవర్‌స్కామ్‌కు తెరలేపింది:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50వేల కోట్ల పవర్‌స్కామ్‌కు తెరలేపిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు."రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమీషన్. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలి అని మాత్రమే ఆయన ప్రభుత్వం ఆలోచిస్తోంది. వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై చెబుతున్నారు. రాష్ట్రాన్ని అరాచకాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోంది. కొత్తగా పాల్వంచ, రామగుండం, మక్తల్‌లో 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రూ.50వేల కోట్లు అవసరం. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.10వేల కోట్లు చెల్లించాలి. అప్పుగా రూ.40వేల కోట్లు తేవాలి. ఈ అప్పు ఎక్కడి నుంచి తెస్తారు?"అని హరీశ్‌రావు నిలదీశారు.

## పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల తగ్గింపుపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమంటూ రాహుల్ గాంధీ గొప్పగా చెప్పారంటూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు.. రూ.160 కోట్లు ఖర్చు చేశారు. కానీ పంచాయతీ ఎన్నికల్లో వారికి కేవలం 17 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఉన్న 24 శాతాన్ని 17 శాతానికి తగ్గించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ గాంధీ స్పందిస్తారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..

మొదటి పేజీ తరువాయి


నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

# పోలీస్ ఏది అనుకుంటే అదే జరుగుతుంది...

- ఎవరు చచ్చిపోతే మాకేంటి...
- విచారణ చేస్తాం నివేదిక మాత్రం ఇవ్వం..?
- నిన్న లోక్ చంద్ర నేడు ప్రభాకర్..
- నిందితులను కాపాడే ప్రయత్నంలో సంగారెడ్డి ఎస్పీ సత్యనారాయణ గౌడ్
- విచారణ అనేది రహస్యంగా జరగాలి సాక్షులను ప్రత్యేకంగా విచారించాలి.
- నాయకులలు సమావేశానికి వచ్చినట్టు అందరికి చెప్పి కూర్చోబెట్టండి నేను వస్తున్నానని డిఎస్పీ సమాచారం ఇవ్వడం వెనుక మర్మం ఏమిటి..
- సాక్షులు ఎవరు అసలు ఎక్కడి వాళ్ళు...
- దాడి చేసిన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ పిలిపించిన కిరాయి కూలీలు
- పోలీసులు సిసిటివి నీ దేనికి ఆధారంగా తీసుకోవడం లేదు...
- ఎవరి అధికారం ఉంటే వారిదే నా.
- డిఎస్పి సత్యనారాయణ విచారణ ఏకపక్షం
- నిన్న జోగిపేట ఈరోజు పుల్కల్ అయినా జర్నలిస్టులకు రక్షణ లేదు...
- మంత్రి సామాజికవరానికి చెందిన అధికారులను పెట్టుకొని పార్టీ నాయకులతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు 24 గంటలు దాటిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదు...
- అరెస్టు సమయంలో వచ్చిన ఆ నలుగురు ఎందుకు వచ్చారని విచారించలేదు
- నిందితుల కాపడే ప్రయత్నంలో డిఎస్పీ విచారణ

**ఇది కథ నిజం న్యూస్**

పోలీస్ స్టేషన్కు వచ్చి ఎవరు ఏ ఫిర్యాదు ఇచ్చిన సరే తీసుకోండి.. కానీ మనం ఏం చేయాలో మనకు తెలుసు... అన్న ధరణితో సంగారెడ్డి ఎస్పీ సత్యనారాయణ గౌడ్ ఏకపక్షంగా విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తులను కాదనకుండా తనపై గాడికి ప్రధాన సూత్రాలు ద్వారా అయినా బోయిన సీఎంతో పాటు మరి కొంతమంది సమీపము కాలానికి చెందిన కొందరు మహిళలను అక్కడికి విడిపించి తప్పుడు సమాచారం ఇప్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీతో ప్రభాకర్ ( జర్నలిస్ట్ ) ఈ ప్రాంతంలో నాలుగు దిశలుగా సీసీ కెమెరాలు ఉన్నాయి... విచ్చరణ చేయవలసి ఉంటుంది. కానీ ఏకంగా ఎక్కడైతే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి ( కట్టే మిషన్ ) వద్దకు వచ్చి ఎవరితో



మాట్లాడాను విచారణ చేపట్టారు

మిల్ యజమాని రాజు మాత్రం తనతో మాట్లాడాడు తాను వస్తున్నానని చెప్పింది వాస్తవమే అని డిఎస్పి చెప్పాడు... కానీ వెంటిలేటర్ కోసం వచ్చాను కొద్దిసేపు వెయిట్ చేయండి అని రాజుకు సంబంధించిన బాబాయ్ చెప్పిన మాటలు మాత్రం పోలీసులు పట్టించుకోలేదు... దీనికి ప్రధాన కారణం యూత్ కాంగ్రెస్ నాయకుడు బోయిన శ్రీనివాస్ ఆయన కనుకూలంగా స్టేట్మెంట్ ఇస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని బెదిరించడంతో అసలు ఆ విషయమే తమతో మాట్లాడలేదని చెప్పడం విచారకరం. ఇక్కడే అసలు విషయం ఆయన వ్యక్తిగతంగా పశువుల కోసం మేత వరి మిషన్తో గడ్డి కట్టించాను అని చెప్పిన డి.ఎస్.పి మీ దగ్గర ఎంత ఏ సమయం వరకు ఉన్నాడు అనేది అడగకపోవడం తనపై దాడి చేసిన వారిని స్పష్టమవుతుంది. బుధవారం విచారణకు వచ్చిన డిఎస్పి సత్యనారాయణ గౌడ్ గొడవ జరిగిన ప్రాంతానికి రాకుండా అక్కడికి సమీపంలో సుమారు 50 మీటర్ల దూరంలో ఉన్న సిసి రోడ్డుపై నిలబడి గొడవ జరిగిన సందర్భంలో లేని మహిళలతో మాట్లాడి ఏం జరిగిందని అడగగా ఇరువురు దొబ్బుకున్నారు కిందపడ్డాడు సిసి రోడ్ పై పడటంతో అతని తలకు గాయం అయిందని చెప్పారు... కానీ తనకు వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు మాత్రం రాడుతోనో ఏదో పదునైన ఆయుధంతో దాడి చేయడంతోటే ఒక ఇంచ్ మందం లోతుగా ఖాయమైందని జిల్లా ఆస్పత్రి డాక్టర్లు ద్వికరించి ఆరు కుట్లు వేశారు. అంటే రోడ్డుపై పడితే అంత లోతుగా గాయం అయ్యే పరిస్థితి ఉండదు. అయ్యా రోడ్డుపై పడితే అటు ఇటుగా గాయాలు అయ్యి.. చెప్పంపై గయలే అవకాశం ఉంటుంది. అలాకాకుండా ఒకే దగ్గర ఐదించిన అందంతో గాయం కావడం చూస్తే ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని స్పష్టమవుతుంది. డీఎస్పీకి చిత్తశుద్ధి నిజాయితీ ఉంటే.. దిగంబర్ ఫోన్ చేసిన ఐదు నిమిషాల్లో వచ్చిన ముగ్గురు మీరు ఎందుకు వచ్చారు.... ఏం చేశారు .. అనేది ప్రశ్నించలేదు. కానీ అక్కడ పక్కనే ఉన్నవారిన్ని మాత్రం ఏం జరిగిద్దని ప్రశ్నించడం వెనుక డి.ఎస్.పి కాంగ్రెస్ పార్టీ చెందిన అంచెల్లను కాపాడే ప్రయత్నం చేసేందుకు ప్రధాన కారణమని స్పష్టమవుతుంది. అసలు జరిగిన సంఘటనపై విచారణ చేయవలసిన డిఎస్పి కేవలం మంత్రి మెప్పు పొందేందుకు అప్పటికి చెందిన నాయకులను కాపాడేందుకు డిఎస్పి మొక్కుబడిగా మాత్రమే విచారణ చేపట్టాలని స్పష్టమవుతుంది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం జరిగిన సంఘటనపల్లి విచారణ చేయాలంటే దాడి జరిగిన వ్యక్తితో పాటు సాక్షులను మాత్రమే తెలుసుకొని విచరణ చేయాలివిచరణ. కానీ దళిత జర్నలిస్ట్ పై దాడి చేసిన వ్యక్తులను ముందుగా పిలుచుకొని విచారణ చేయడం వెనుక మరణం ఏమిటి అనేది జిల్లా ఎస్పీ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చెస్ చేసిన అరెస్టు చేయరా..? విధి నిర్వహణలో ఉన్న ఒక దళిత జర్నలిస్ట్ దాడి చేసిన వ్యక్తులను ముందుగా పిలుచుకొని విచారణ చేయడం వెనుక మరణం ఏమిటి అనేది జిల్లా ఎస్పీ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చెస్ చేసిన అరెస్టు చేయరా..? విధి నిర్వహణలో ఉన్న ఒక దళిత జర్నలిస్ట్ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయి 24 గంటలు దాటిన ఇంతవరకు వారిని అరెస్ట్ చేయకపోవడం వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉందని స్పష్టమవుతుంది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదైన 24 గంటల్లోనే నిదుతులను అరెస్ట్ చేయాలి. అది డిఎస్పీ విచారణ అనంతరం. అది కూడా పూర్తయిన నీతిలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదనేది పరిశీలిస్తే వారిని కాపాడే ప్రయత్నం డిఎస్పి చేస్తున్నారని స్పష్టం. డీఎస్పీ నిర్లక్ష్యమాలనే లోక్ చంద్ర ఆత్మహత్య... ఒకే థాంక్యూ రా బంగారం చెందిన యూట్యూబ్ పబంగారం చెందిన యూట్యూబ్ బర్ లోక్ చంద్ర ఆత్మహత్య చేసుకోవడానికి సంగారెడ్డి డి.ఎస్.పి సత్యనారాయణ గౌడ్ వీరు లక్ష్మీ ప్రధాన కారణమని ఫ ఆత్మహత్య చేసుకోవడానికి సంగారెడ్డి డి.ఎస్.పి సత్యనారాయణ గౌడ్ వీరు లక్ష్మీ ప్రధాన కారణమని కష్టమవుతుంది . ఎందుకు అంటే లాడ్జిక్కు వచ్చిన ముగ్గురిలో ఒకరు అనుమాన సపతంగా మృతి చెంతే.. మిగతా ఇద్దరిని పోలీసులు ఎందుకు విచారించలేదు.. వారి నుంచి సత్యనారాయణ గౌడ్ అనే డి.ఎస్.పి అదే సామాజిక వర్గం చెందిన వ్యక్తి నుంచి పెద్ద మొత్తంలో ముదుపులు తీసుకొని విచ్చరణ మక్కుబడిగా చేసి వదిలేసారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో అమ్మాయకుడైన రూరల్ ఎస్సై ని సస్పెండ్ చేశారు. ఎస్హెచ్ఓ అంటే పోలీస్ స్టేషన్ నివారణ మాత్రమే చూస్తారు కానీ.. సీఐ ఆపై టీఎస్పీ స్థాయి అధికారి ఉన్న దగ్గర సిఐ, డీఎస్పీ స్థాయి ఉన్న దగ్గర ఎస్సై బెదిరింపులో పాల్పడే అవకాశం ఉండదు. కానీ డిఎస్పి సత్యనారాయణ గౌడ్ , తనకున్న బంధుత్వాలతో పాటు.. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడికి సమీప బంధువు కావడంతో పాపా గౌడు అనే వ్యక్తిని తప్పించే ప్రయత్నంలోనే డీఎస్పీ ఎస్సైని తప్పుదోవ పట్టి సస్పెండ్ చేశారన్నది అర్థమవుతుంది. తాజాగా పుల్కల జరిగిన దాడి సంఘటన కూడా కేవలం ఎస్పి ఆదేశించిన డి.ఎస్.పి తీవ్ర ఫాల్స్ కేసుగా.. చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారూ. విచ్చరణకు వచ్చే ముందు ఎక్కడ గొడుగు జరిగింది ఆ ఇంటి పక్కన ఎవరువిచ్చరణకు వచ్చే ముందు ఎక్కడ గొడుగు జరిగింది ఆ ఇంటి పక్కన ఎవరు ఉంటారు వారిని మాత్రమే అందుబాటులో ఉంచాలనేది పోలీస్ శాఖ చెబుతుంది. డీఎస్పీతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ కున్న సంబంధంతో విచారణకు వస్తున్నాం అనుకూలంగా స్టేట్మెంట్ ఇచ్చే వారిని అందుబాటులో ఉంచండి అని చెప్పడంతో రోజుకు 500 కూలి ఇచ్చి డీఎస్పీ వచ్చి పోయేవరకు కూడా వేచి ఉంచారు. సంఘటన జరిగిన ప్రాంతానికి అక్కడున్న మహిళలకు ఎలాంటి సంబంధం లేదు. కానీ కేవలం మంత్రి మెప్పు పొందేందుకు ఉద్దేశపూర్వకంగానే కేసులు తప్పుదోవ పట్టిస్తున్నారని స్పష్టమవుతుంది. ఆ నలుగురు ఎందుకు వచ్చారని విచారించలేదు... ఆ ప్రాంతంలో సంఘటన జరిగింది పక్కన పెడితే.. తనపై దాడి చేసిన వ్యక్తితో పాటు అతను సహకరించిన నలుగురు వ్యక్తులు ఆ సమయంలో ఎందుకు వచ్చారు... సంఘటన జరిగిన ప్రాంతానికి వారు ఉన్న ఇంటికి ఎంత దూరంలో ఉంది... ఎందుకు వచ్చారు అనేది కనీసం డిఎస్పి నోట్లు నుంచి ప్రశ్న కూడా రాలేకపోయింది. ఇదంతా చూస్తే కేవలం బోయిన సీన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతిషన్ కాపాడేందుకు డిఎస్పి ప్రయత్నిస్తున్నాడని స్పష్టమవుతుంది.

# టాటా సేవలు మరవలేము

- జిల్లా అడిషనల్ కలెక్టర్ దార వేణుగోపాల్



**ఇది కథ నిజం న్యూస్**

కొత్తగూడెం:టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ప్రారంభించి నేటికీ సంవత్సరం అవుతున్న సందర్భంగా ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ దార వేణుగోపాల్ పాల్గొన్నారు. మొదటి యానివర్సరీ కార్యక్రమం విద్యానగర్లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ధారా వేణుగోపాల్ మాట్లాడుతూ టాటా అంటేనే ట్రస్ట్, అలాంటిది టాటా ఇన్సూరెన్స్ నేనూ కూడా తీసుకున్నాను... అందరికి ఇన్సూరెన్స్ అనేది చాలా అవసరం. ప్రతి ఒక్కరికి భీమా చేయించడం వలన ఆర్థిక రక్షణ ఉంటుందని తెలియ చేసారు.అలాగే బ్రాంచ్ ఎ డి ఒ ఏ రాము సుర మాట్లాడుతూ బ్రాంచ్ ముందుకు వెళ్ళడానికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగడానికి, టాటా ఏ ఐ ఏ ఉపయోగపడుతుందనియు, ఇంక టాటా సేవలు ఉధృతం చేస్తామని చెప్పారు.బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ ఈ సంవత్సర కాలం లో ఎన్ని పాలసీలు చేసి ఎన్ని కుటుంబాలను కాపాడగలిగాము అని,ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని, ఇంకెంతో ముందుకు సాగిపోతామని తెలియ చేసారు.ఓ మహిళా మేలుకో అనే నాటికను(ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్) టాటా ఏఐఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్ కమల రాణి కొచ్చెర్ల, ప్రసాద్ లీడర్, బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల అద్భుతంగా ఈ నాటికకు ప్రాణం పోశారు.. అందరికి ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి తెలియ చేసారు.బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చిన వారికి శాలువలు, మెమోటోస్ తో కలక్టర్ సన్మానించారు,వచ్చిన లీడర్స్ కూ అడ్వైసర్స్ అందరికి రతన్ టాటా బ్యాడ్జ్ లు కీ చైన్స్ ఇచ్చారు..ఇందులో బామ్ వెంకటేష్ రాహుల్,లీడర్స్ కొర్ర రాములు, పాషా, సుధాకర్, మానస,పావని మహేష్,సుమన్, ఆనంద్, మానస, సామ్రాజ్యం, జోత్స్న, గాయత్రీ,రాకేష్,దేవరాజ్, చందు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి..

-3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి
-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



**ఇది కథ నిజం న్యూస్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని అలాగే రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తుందని ఈ కోడ్లు కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్ పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని కోడ్ (2019) పారిశ్రామిక సంబంధాల మరియు(2020)కోడ్ సామాజిక భద్రత( 2020 )కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలొ సిఐటియు నాయకులు ముధం అరుణ్ కుమార్ రైతు సంఘం నాయకులు మోహన్ పటేల్ దశరథ్ స్వామి శీను కృష్ణంరాజు గంగారాం సాగర్ ఈశ్వర్ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కులాలపై రిజర్వేషన్లలో పెద్ద అన్యాయం

- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్



**ఇది కథ నిజం న్యూస్**

జిల్లాలో ఎస్టీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఆరోపించారు. 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాలోని ఏ గ్రామానికీ సర్పంచ్, వార్డ్ సభ్యుల హోదాల్లో ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోవడం ఆగ్రహానికి గురిచేస్తోందని వారు పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో రొటేషన్ ప్రకారం రిజర్వేషన్లు అమలులో ఉండగా, ఈసారి ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం కూడా రిజర్వేషన్లు ఇవ్వకుండా విరుద్ధంగా వ్యవహరించిందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.వీణవంక మండలంలోని హిమ్మత్‌నగర్‌లో సర్పంచ్ పదవి, కోర్కల్ గ్రామంలో వార్డ్ మెంబర్, మానకొండూరు మండలంలోని పోచంపల్లి సర్పంచ్,మానకొండూరు గ్రామంలో వార్డ్ మెంబర్, కొత్తపల్లి మండలంలోని చింతకుంట సర్పంచ్, జమ్మికుంట మండలంలోని మాచినపల్లి గ్రామంలో వార్డ్ సభ్యుల హోదాలు గతంలో ఎస్టీలకు రిజర్వ్ చేయగా, ఈసారి పూర్తిగా తొలగించారని వారు తెలిపారు.రాజకీయంగా, సామాజికంగా ఎస్టీ కులాలపై నిరంతరం అన్యాయం జరుగుతోందని, వెంటనే జిల్లా కలెక్టర్ రిజర్వేషన్ జాబితాను పునఃసమీక్షించి సవరిస్తేనే న్యాయం జరుగుతుందని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం తరఫున పూతాడి శ్రీనివాస్, కుతాడు తిరుపతి కుమారస్వామి తదితరులు ఈ విజ్ఞప్తి చేశారు.

# ఫ్రీ అండ్ ఫైర్ ఎన్నికల నిర్వహనే లక్ష్యంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు..

- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు పరచడం జరుగుతుంది..
- ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి వీలులేదు..
- అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టను కట్టుదిట్టంగా నిర్వహించాలి..
- గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**ఇది కథ నిజం న్యూస్**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగకుండా ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ లతో కోఆర్డినేషన్ తో చెక్‌పోస్టులను నిర్వహించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు తమ, తమ ఏరియాలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. అక్కడి పరిస్థితులను సమీక్షించాలని అన్నారు. హిస్టరీ షీటర్లను, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్ప్రవర్తన కోరుతూ.. ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలన్నా సూచించడం జరిగింది. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ దూరంలో మార్క్ చేయించాలని, వీడియో రికార్డింగ్ చేయించాలని అన్నారు. ఎన్నికల ప్రశాంత వాతావరణాన్ని ప్రభావితం చేసే విధంగా ఇతర వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా సామాజిక మాద్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఫార్వార్డ్ మెసేజ్ చేసి, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే.. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. ఎన్నికలకు సంబంధించిన పోలీస్ సిబ్బంది ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు.

# బీసీలు ప్రతీ చోట పోటీకి సిద్ధంగా ఉండండి..

**–జిల్లా అధ్యక్షుడు తాహేర్, కార్యదర్శి బొక్కల సంతోషి వేణు**
**–బీసీల ఓటు శక్తినే విజయానికి ఆయుధంగా మార్చుకోవాలి**
**–జీవో 46 అమల్లో వైఫల్యం బీసీలకు న్యాయం ఎక్కడ?**

ఇది కథ నిజం న్యూస్
బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకలు మాట్లాడుతోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు తాహెర్ ఘాటుగా విమర్శించారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి పూర్తిగా అన్యాయమంటూ మండిపడ్డారు. జిల్లాల వారీగా నోటిఫికేషన్లు వెలువడినప్పటికీ, బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వంలో లేదని తాహెర్ ఆరోపించారు. జీవో నంబర్ 46 ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం గెజెట్ విడుదల చేసినా, అమలు విషయంలో ధీమా లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేస్తానని ఇచ్చిన భారీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీసీలను ఎప్పటికప్పుడూ ఆశ్వాసాలతో మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశ్యమే బీసీలను బలహీనపరచడమేనని ఆరోపించారు. అగ్రవర్ణ కులాల చేతుల్లో బీసీ వర్గాలు దశాబ్దాలుగా అణిచివేతకు గురయ్యామని, ఇప్పటికైనా బీసీ వర్గాలంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని తాహెర్ పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీలకు పునరుజ్జీవన పోరాటం ప్రారంభమైందని, ఈ పోరాటాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో విస్తరించాలని సూచించారు.



అగ్రవర్ణాల అణచివేతకు ఇప్పటినుంచే చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో బీసీ వర్గాలకు న్యాయం మరింత దూరమైపోతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా టీఆర్పీ ప్రధాన కార్యదర్శి బొక్కల సంతోషి మాట్లాడుతూ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీ చేసి గెలుపొందాలంటే ప్రతి బీసీ కుటుంబం చైతన్యవంతం కావాలని అన్నారు. బీసీ యువత తమ సామాజిక వర్గ శక్తిని అర్థం చేసుకుని ప్రతి ఇంటిలో అవగాహన కల్పించాలని సూచించారు. బీసీల ఓటు ఒక శక్తి, ఆ శక్తిని సక్రమంగా వినియోగిస్తే రాజకీయాల్లో శాశ్వత మార్పు తథ్యమని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు కేవలం స్థానిక స్వరాజ్య వ్యవస్థకు సంబంధించినవే కాకుండా, బీసీ వర్గాల భవిష్యత్తును నిర్ణయించే కీలక సమయమని బీసీ వర్గాలు విభజనకు లోను కాకుండా ఒకే తాటిపై నిలబడితేనే సర్పంచ్ పదవులు పెద్ద సంఖ్యలో బీసీలకు దక్కుతాయని పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీసీల పాత్ర, అభ్యర్థుల ఎంపిక, గ్రామ స్థాయి ప్రచార వ్యూహం, ఓట్ల విభజన నివారణపై విస్తృత చర్చ జరిగింది. బీసీ వర్గాల శక్తిని ఏకం చేస్తేనే సర్పంచ్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు అప్రతిహతంగా గెలవగలరన్న అభిప్రాయం సాధారణమైంది. ఈ సమావేశంలో కామారెడ్డి మండల అధ్యక్షుడు సిద్ధరాములు, రాజంపేట మండల అధ్యక్షుడు మెత్తల అనిల్ పటేల్, బీబీపేట మండల అధ్యక్షుడు మేడుదుల కాషా గౌడ్, బిక్నూర్ మండల అధ్యక్షుడు సిరిగాదా చంద్రకిరణ్, పాల్వంచ మండల అధ్యక్షులు వివిధ మండల పాల్గొన్నారు..

# తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ తరపున నికత్ జరీన్ కు ఘనంగా సన్మానం



ఇది కద నిజం:
వరల్డ్ కప్ ఫైనల్స్ గ్రేటర్ నోయిడా లో బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో భారతదేశం తరపున తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాక్సర్ నికత్ జరీన్ పాల్గొని బంగారు పతకం సాధించి హైదరాబాద్ విచ్చేసినందుకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ తరపున సన్మాన చేయడం జరిగింది. భారతదేశానికి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టల్లో అగ్రగానాల్లో నిలిపినందుకు ఫెడరేషన్ సభ్యులు అభినందించడం జరిగింది వారి నివాసంలో ఈ ఒక సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రెటరీ పి.రవీందర్ గారు, వైస్ ప్రెసిడెంట్ బీడీ మన్మోహన్ గారు, ఎల్లయ్య గారు, కోశాధికారి రవీందర్ గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ గారు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వినేష్ బాబు గారు, నికత్ జరిన్ తండ్రి జమీల్ అహ్మద్ గారు, శివకుమార్, సన్నీ, అశ్విత, సురేష్ తదితరులు పాల్గొన్నారు కార్యదర్శి గారు మాట్లాడుతూ రాబోయే టోర్నమెంట్లో ఏషియన్ చాంపియన్షిప్,కామన్వెల్త్ గేమ్స్ లో బంగారు పతకా తేవాలని ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ప్రముఖ న్యాయవాది వి.ఎల్. నరసింహారెడ్డికి నివాళులు అర్పించిన బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు..

ఇది కథ నిజం న్యూస్
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి.ఎల్. నరసింహారెడ్డి కి నివాళు లుఅర్పించి అనంతరం. భౌతిక దేహం ముందు అనేకమంది వక్తలు మాట్లాడడం జరిగింది ఈ సభకు సభ ఆధ్యక్షులుగా. విజయరామరాజు పోరా కులసంఘ నాయకులు. పెంచారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ. ఆయన విద్యార్థి దశ నుండి కమ్యూనిజం భావాలు కలిగిన వాడని చదువుకున్న రోజుల్లో ఢిల్లీ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ జెండా పైన ఎన్నికల్లో గెలిచి విద్యార్థుల సమస్యలపై అట్లాగే వారి సొంత ఊరు సిరికొండ నిజాంబాద్ జిల్లా అయిన పార్టీ నిర్మాణ కోసం



కామారెడ్డికి రావడం జరిగిందని కామారెడ్డిలో అనేక పోరాటాలు హమాలీల సారా వ్యతిరేక ఉద్యమం. గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ గురించి మరియు కాలేజీ ఆస్తుల కోసం గోదావరి జలాల కోసం పాదయాత్రలు స్థానిక సమస్యల పైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం రంగాచారి నగర్ బతుకమ్మ కుంట వాంబే కాలనీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఉద్యమాలు డిగ్రీ కళాశాల ఆస్తుల కోసం అనేక పోరాటాలు నిర్మించిన వ్యక్తిని ఆయన భౌతికంగా దూరంగా ఉన్న ఆయన ఉద్యమాలు సజీవంగా ఉన్నాయని అట్లాగే. ఆయనను నిరుపేద వాకిలని పిలవడం జరిగిందని అట్లాగే మున్సిపల్ కామారెడ్డిలో టెండర్ల విషయంలో అనేక దోపిడీలు జరుగుతున్నాయని కాంట్రాక్టు వ్యవస్థను చేసిన చరిత్ర ఆయనదని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలను ఇతర వామపక్ష ఉపాధ్యాయ సంఘాలను అడ్వకేట్ అనేక నిరుపేదల కోసం అట్లాగే తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీని తెలంగాణ తీర్మానం చేయాలని రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకత్వానికి కరుడుగట్టిన తెలంగాణ వాదిగా ముద్ర వేసుకున్న చరిత్ర నరసింహారెడ్డి గాని ఆమె అన్నారు. కార్మికులకు ఈత కార్మికులు అమాలి కార్మికులు మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు సిమెంట్ హమాలీల కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర జిల్లాలో ఆయనదని 40 సంవత్సరాలుగా ఉద్యమాలకు తెలంగాణ ఉద్యమం కీలకపాత్ర వహించిన ఆయన మరణం తీరనిలోటని ఆమె అన్నారు అనంతరం ఆయన గురించి సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అడ్వకేట్ కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందర రమేష్ బహుజన ఐక్యవేదిక కన్వీనర్ సిద్ధిరములు తెలంగాణ టిటిఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు తోట హనుమాన్లు ఆర్టీసీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ వీడి దాసు బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ .సిద్ధ రాములు నరసింహారెడ్డి గురించి మాట్లాడడం జరిగింది.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన బాలానగర్ డీసీపీ

ఇది కద నిజం:
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఈరోజు బాలానగర్ డిసిపి కె.సురేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, డ్యూటీ రోస్టర్ తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి జగద్గిరిగుట్ట పీఎస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ డి వెంకటేశంను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.



అనంతరం రిసెప్షన్, సెక్షన్ ఇన్‌చార్జ్ రూమ్, డీఐ కేబిన్, ఎస్ఐల కేబిన్లు, రౌడీషీట్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిటిషనర్లతో మాట్లాడి, పోలీసులు స్పందిన ఎలా ఉంది వంటి వివరాలను స్వయంగా అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

# 8వ కాలనీ అర్.జీ.2 జిఎం కానీ ఆఫీసు ముట్టడి విజయవంతం..

ఇది కథ నిజం న్యూస్
8వ కాలనీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం ఆర్.జి.20 జిఎం ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఏఐటియుసి ఆర్.జి 2 బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు గారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జే ఏ సి నాయకులు ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్ రాజారత్నం బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ టిబిజికేఎస్ నుండి మిరియాల రాజిరెడ్డి అయిలి శ్రీనివాస్ సిఐటియు నుండి ఉల్లి మొగిలి కుంట ప్రవీణ్ ఐ.ఎన్.టి.యు.సి నుండి కొత్త సత్యనారాయణ పాల్గొన్నారు.
కేంద్ర ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్లుగా విభజించి వాటిని అమలు చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం ఏర్పడుతున్న సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు గత మూడు రోజుల నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈ రోజున సాయంత్రం నాలుగు గంటలకు ఆర్ జి 2 జిఎం ఆఫీస్ ను జేఏసీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ముట్టడి చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికులు నిరవధిక సమ్మెకు సైతం వెనుకాడేది లేదని జేఏసీ నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. నాయకులు నాచగొని వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య పిట్ సెక్రటరీలు సెగ్గం




శంకర్, మోటపలుకుల మహేందర్, బొంతరాజు మరియు అల్లి రమేష్, సాగే కృష్ణ, రాజ్ కుమార్, వర్షా రాజ్ కుమార్, కిషోర్ బాబు,వెంకటేష్, చిట్టంపల్లి పోశం ,తోట తిరుపతి,జి.రమేష్,
బి.రంజిత్ కుమార్ ,సంతోష్, సురేష్, రవి మోహన్, యాకూబ్ హుస్సేన్,రేండ్ల కుమార్, చంద్రశేఖర్, పిట్టల రమేష్, బుర్ర రమేష్, రామస్వామి, వెంకటేష్ గౌడ్, అభినవ్, మోహన్, అజయ్, గణేష్, రవివర్మ, ఆకుల సురేష్, రాజేష్, ప్రశాంత్, శ్రీనివాస్, దేవా, పోషన్న, సాజరి రమేష్, రాయమల్లు, కొమురయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అత్తాపూర్‌లో విజిబుల్ పోలీసింగ్ విస్తృత వాహన తనిఖీలు





ఇది కద నిజం, అత్తాపూర్:
రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో ఈరోజు అత్తాపూర్ ప్రాంతంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. భద్రతా చర్యలలో భాగంగా పిల్లర్ నెంబర్ 141 వద్ద భారీగా వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సరైన ట్రాఫిక్ పత్రాలు, అనుమతులు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ప్రజల్లో జాగ్రత్త, నిబంధనల పట్ల అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ డ్రైవ్ నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాసరావు, ఏసీపీ టి. శ్రీనివాస్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నూతన కమిటీ ఏకగ్రీక ఎన్నిక



ఇది కథ నిజం న్యూస్
తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం1104 బాన్సువాడ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడు విజయేందర్ కార్యదర్శి షేర్ అలీ ఉపాధ్యక్షుడు జిల్యా నాయక్ అదనపు కార్యదర్శి బస్వంత్ ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిజి ఎన్ పి డి సి ఎల్ కంపెనీ1104 యూనియన్ అధ్యక్షులు కామారెడ్డి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# బెట్టింగ్‌కు బానిసైన ఎస్సై సర్వీస్ రివాల్వర్ తాకట్టు

ఇది కద నిజం, హైదరాబాద్:
ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై అప్పుల బారి నుండి బయటపడాలనే లక్ష్యంతో దారితప్పిన ఎస్సై చివరకు సస్పెన్షన్‌కు గురయ్యాడు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న భానుప్రకాశ్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు.



వివరాల్లోకి వెళ్తే భానుప్రకాశ్ అప్పులు తీర్చుకోవడంలో భాగంగా రికవరీ చేసిన చోరీ సొత్తులోని బంగారాన్ని తస్కరించి, దాన్ని తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ డబ్బులు కూడా ఇంకా సరిపోకపోవడంతో చివరికి తన సర్వీస్ రివాల్వర్‌ను కూడా తాకట్టు పెట్టినట్టు తెలిసింది. తాకట్టు పెట్టిన రివాల్వర్ కనిపించడంలేదంటూ పై అధికారులకు బుకాయిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేసిన ఎస్సైపై అంతర్గత దర్యాప్తు ప్రారంభమైంది. నిజాలు వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, భానుప్రకాశ్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనతో శాఖలో ముగ్ధత నెలకొనగా, ఘటనపై మరింత లోతైన విచారణ కొనసాగుతోంది.